14న మెగా బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

మల్కాజిగిరి: కాప్రా నగర బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో 14వ తేదీన మెగా బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. మల్లాపూర్ రామానుజ మందిర ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఫోన్: 96423 14535, 99857 95760.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేస్తున్న శ్రావణ్‌కుమార్‌రెడ్డి

బోడుప్పల్: చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు కృషి చేయాలని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో జరిగిన 10వ నేషనల్ లెవెల్ కరాటే కుంగ్‌ఫూ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వెల్లడించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిమ్నాస్టిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డేవిడ్ లారెన్స్, సన్ ఫైటర్ కుంగ్‌ఫూ డైరెక్టర్ వి. నందప్రసాద్, కరాటే మాస్టర్ చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ పల్లెసభను విజయవంతం చేయాలి



బీజేపీ పల్లెసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

మౌలాలి: ఈ నెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లె పల్లెకు బీజేపీ - ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ అన్నారు. సోమవారం వినాయక్‌నగర్‌లోని బీజేపీ ఓబీసీ మోర్చా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీజేపీ పల్లెసభ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. మల్కాజిగిరి అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ చింతకుంట విటోభ, నాయకులు వసంశెట్టి శ్రీనివాస్, మంగేష్, గోపాలకృష్ణయాదవ్, ఆనంద్‌గౌడ్, మణిరత్నం, కిరణ్, కృష్ణ, అంజలియాదవ్, అనురాధ, అక్షయ్‌గౌడ్, సురేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ టికెట్లు విక్రయిస్తున్న 22 మంది అరెస్టు

ఉప్పల్: ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న పలువురిని ఉప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపుగా 22 మంది వద్ద నుంచి 120 టికెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి తెలిపారు.

ఎంటమాలజీ విభాగంపై సమీక్ష నిర్వహించండి



వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్‌లో ఎంటమాలజీ విభాగం పనితీరు సరిగ్గా లేదని సమీక్ష నిర్వహించాలని గ్రేటర్ కమిషనర్ లోకేష్‌కుమార్‌ను కలిసి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను పరిరక్షించడంతో పాటు మురుగు నీటి డైవర్షన్ లేకపోవడంతో గుర్రపు డెక్క పెరిగి దోమలబెడద పెరిగిపోతోందన్నారు. ఎంటమాలజీ విభాగం తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ విభాగంపై సమీక్ష నిర్వహించాలని గ్రేటర్ కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కుషాయిగూడ: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. సోమవారం చర్లపల్లి డివిజన్, వీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని, కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తారన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు నాగిళ్ల బాల్‌రెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కనకరాజుగౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే పట్టుగొమ్మలు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



చిలుకానగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తూ..

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేస్తూ మూడోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నెర్దం భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి

చిలుకానగర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పిట్టల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరయ్యారు. జల్లి మోహన్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, సంతోష్, విజయ రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో..

ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. కురుమ సంఘం అధ్యక్షులు గొరిగె ఐలయ్య, చింతం వెంకటేష్, జన్ని రఘు, కర్రె శ్రీనివాస్, గొరిగె ఐలేష్, బర్లకృష్ణ, గొరిగె జహంగీర్, బట్కిరి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎలిఫెంట్ చౌరస్తాలో..

మల్లాపూర్: మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాళులర్పించారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, హమాలీ శ్రీను, సీతాల వీరాస్వామి, భూమండ్ల శ్రీశైలం, దొడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ రవీంద్రనగర్ కాలనీలో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అధికారులతో కలిసి సమస్యలపై పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ సమస్యలు, మ్యాన్‌హోల్స్‌పై మూతలు వేయాలని, పార్కులను ఆధునీకరించాలని, నాలా పనులు చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన మాట్లాడుతూ.. దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేసిరెడ్డి, పీఎం.వెంకటరమణారెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, బద్దం భాస్కర్‌రెడ్డి, డాక్టర్ బీవీ.చారి, సోమిరెడ్డి, శ్రీధర్, భాగ్యలక్ష్మి కాలనీవాసులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



శంకుస్థాపన పనుల్లో మేయర్ సామల బుచ్చిరెడ్డి

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. 18వ డివిజన్‌లోని ఉదయనగర్ కాలనీలో రూ.19 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ.4.50 లక్షలతో తాగునీటి పైపులైన్లకు సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే 27వ డివిజన్‌లో రూ.42 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 24వ డివిజన్‌లోని జ్యోతినగర్‌లో తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా అన్ని డివిజన్లలో తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్యం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కార్పొరేటర్లు పులకండ్ల హేమలతారెడ్డి, బందారం అంజలిదేవి, నాయకులు గుర్రాల వెంకటేశ్‌యాదవ్, బందారం శ్రీధర్‌గౌడ్, పులకండ్ల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంతో స్పందించిన రాచకొండ సీపీ



ఫిర్యాదు స్వీకరిస్తున్న సీపీ డీఎస్ చౌహాన్

అల్వాల్: ఫిబ్రవరిలో చేర్యాల గ్రామ పరిధిలోని ఓ ప్రముఖ గురుకుల పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ 6వ తరగతి బాలుడు తుమ్మల హనివర్ధన్ నుంచి కమిషనర్ డీఎస్ చౌహాన్ స్వయంగా తన చాంబర్ నుంచి బయటకు వచ్చి ఫిర్యాదు స్వీకరించారు. బాలుడి వైద్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల మేనేజ్‌మెంట్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లల పరిరక్షణకు రాచకొండ కమిషనరేట్ ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



మల్కాజిగిరి: పేదల కష్టాలు తొలగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలో పాదయాత్ర నిర్వహించారు. వెంకటేష్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, గుత్తి చందర్, రాములు, సత్యనారాయణగౌడ్, సురేష్‌యాదవ్, ఆలీ, శ్రీనివాసరెడ్డి, పోల్కం వెంకటేష్, ఉమేష్‌సింగ్, శంకర్, వినోద్‌గౌడ్ రమేష్ పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేస్తా

కాప్రా: సమస్యలపై పోరాటానికి ఎప్పుడూ ముందుంటానని ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్‌రెడ్డి అన్నారు. కాలనీల అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం కలిసి కృషి చేసేందుకు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నూతన జైజవాన్ కాలనీ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులను ఆమె సోమవారం సన్మానించారు. జైజవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సెక్రటరీ కరీంసాబ్, జాయింట్ సెక్రటరీ జీఎస్ఎస్‌రావు, ట్రెజరర్ పోలురాజు పాల్గొన్నారు.

కొత్త వాటర్ లైన్ వేయండి

అల్వాల్: డివిజన్ పరిధిలోని న్యూ మెస్ కాలనీలో సోమవారం కార్పొరేటర్ చింతల విజయశాంతి జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో కొత్త వాటర్ లైన్ వేసేందుకు పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని జలమండలి జీఎం సునీల్‌కుమార్‌కు ఆమె సూచించారు. జలమండలి మేనేజర్ మల్లికార్జున్, రమేష్, శేఖర్, కాలనీ అధ్యక్షులు బాలకృష్ణ పాల్గొన్నారు.



సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి

అల్వాల్: హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఏడబ్ల్యూహెచ్‌ఓ కాలనీలో సోమవారం నిర్వహించిన హరితహారం, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవానికి ఆయన స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం కమలాలయ ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం డివిజన్ పరిధిలో ఉన్న అన్నికాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేద్ విహార్ సొసైటీ సభ్యులు, కమలాలయ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు వినోద్‌కుమార్, డీవీఎన్ శర్మ, కాలనీవాసులు, స్థానిక నాయకులు భాస్కర్, మల్లెల శివ, రఘునాథ్, లక్ష్మణ్, శ్యాంసుందర్, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రావు, అధికారులు రాజు, ఏఈ అరుణ్ పాల్గొన్నారు.



జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

'దళిత బంధు' బీఆర్‌ఎస్ కార్యకర్తలకేనా..?



ఉప్పల్ చౌరస్తాలో 24 గంటల నిరసన కార్యక్రమంలో ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, బీజేపీ నేతలు తదితరులు

మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

ఉప్పల్: పక్షపాతం చూపనని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్‌ఎస్ నాయకులకే దళిత బంధు ఇవ్వడం పక్షపాతం కాదా..? అని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. దళితుల కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని బీఆర్‌ఎస్ కార్యకర్తలే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు ప్రతిఒక్కరికీ అందించాలనే డిమాండ్‌తో ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ చౌరాస్తా వద్ద టెంట్ వేసుకుని 24 గంటల పాటు నిరసన ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, దళితులకు మూడు ఎకరాల సాగు భూమి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాతో దళితులందరికీ దళిత బంధు ప్రకటించిన ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు కాకుండా, కేవలం బీఆర్‌ఎస్‌తో సంబంధం ఉన్న వారికే ఇస్తోందన్నారు. కార్పొరేటర్లు కక్కిరేని చేతన, బండారు శ్రీవాణి, మహంకాళి లక్ష్మణ్, నిదాన కవి శ్రీరాములు, ఏచూరి యాదగిరి, కొల్లు బాలరాజ్, సింగారం కార్తీక్, ఎం.సతీష్, రావుల బాలకృష్ణ, బాల్ చందర్, తాల్లపల్లి లింగం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోండి



అల్వాల్: అల్వాల్ జొన్నబండలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు సోమవారం అల్వాల్ మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానికంగా అనుమతి లేకుండా చర్చిని నిర్మిస్తున్నారని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

మొదటిరోజు ప్రశాంతంగా 'పది' పరీక్షలు

రామంతాపూర్: రామంతాపూర్ పరిధిలో ఏర్పాటు చేసిన 8 పరీక్ష కేంద్రాలైన జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, సెయింట్ జోసెఫ్, సెయింట్ జాన్స్, చైతన్య భారతి, శ్రీచైతన్య, వైష్ణవి, సాయిరాం కాన్వెంట్‌తో పాటు విశ్వశాంతి స్కూళ్లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం ప్రారంభమైన పది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

మల్కాజిగిరి, అల్వాల్ మండల పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి, అల్వాల్ మండల పరిధిలో 'పది' పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. మల్కాజిగిరి మండల పరిధిలోని 16 సెంటర్లలో 3,070 మంది విద్యార్థులకు 3,064 మంది, అల్వాల్ మండల పరిధిలోని 9 సెంటర్లలో 1,569 మంది విద్యార్థులకు 1,563 మంది హాజరయ్యారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు 1) శ్రీమతి రేఖా దేవి చౌదరి భర్త ప్రకాష్ చౌదరి, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి : వ్యాపారం, మరియు 2) ప్రకాష్ చౌదరి తండ్రి కేసారాంజీ, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి : వ్యాపారం, ఇరువురి నివాసం : రామాంతపూర్, వారు రామాంతపూర్ మెయిన్ రోడ్‌లో గల మేఘ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రక్కన, St. జాన్ రీజనల్ సెమినరీ సొసైటీలోని ఖాళీ స్థలం ప్లాట్ నం.లు 228 & 241 పాత రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ (మం), రామాంతపూర్ ఖల్సా (గ్రా)లోని సర్వే నం. 47, 49, 53,55-67లోని 466.66 చ.గ.లు లేదా 390 చ.మీ.ల మొత్తం విస్తీర్ణం కలిగి ఉన్న యజమానులు శ్రీ గంగసాని రాజేశ్వర్ రెడ్డి మరియు శ్రీమతి జి. రజిత వారి నుండి కొనుగోలు చేయుటకు అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారని సాధారణ ప్రజలందరికీ ఇందుమూలంగా తెలియ జేయడమైనది. ఎవరికైనా ఏదేని క్లెయిమ్, హక్కు, ప్రయోజనం, టైటిల్, లీన్ ఉంటే ఈ ప్రకటన తేదీ నుండి (7) రోజులలోగా దిగువ తెలిపిన చిరునామాలో సంప్రదించవచ్చును. లేనట్లయితే మేము తదుపరి అమ్మకం లావాదేవీ కోసం ముందుకు కొనసాగుతాము.

ఆస్తి షెడ్యూల్

రామాంతపూర్ మెయిన్ రోడ్‌లో గల మేఘ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రక్కన, St. జాన్ రీజనల్ సెమినరీ సొసైటీలోని ఖాళీ స్థలం ప్లాట్ నం.లు 228 & 241 పాత రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ (మం), హైదరాబాద్-500013, రామాంతపూర్ ఖల్సా (గ్రా)లోని సర్వే నం. 47, 49, 53, 55-67లోని 466.66 చ.గ.లు లేదా 390 చ.మీ.ల యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 100 మెయిన్ రోడ్ (ఉప్పల్ మెయిన్ రోడ్), దక్షిణం: 40' వెడల్పు రోడ్, తూర్పు: పొరుగువారి భూమి (క్రోమా కాంపౌండ్ వాల్), పశ్చిమం: మేఘ డిగ్రీ కాలేజ్ (ప్లాట్ నం.లు 229 & 240)

కంచాల శ్రీనివాస్, బి.కాం.ఎల్.ఎల్.ఎమ్, అడ్వకేట్
2-3-471, రోడ్ నం. 3, శ్రీ సాయి నగర్ కాలనీ, నాగోల్-ఉప్పల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్-500068. సెల్ నం. 9346641251, 9160515123, మెయిల్: kshatriyasreenivas@gmail.com